



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 86 | ఆదివారం 16 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 86 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 16 SUNDAY NOVEMBER 2025 | PAGES : 8 | Rs :2-00


## కుటుంబానికో పారిశ్రామికవేత్తే లక్ష్యం: మంత్రి లోకేశ్




- ☞ ఏపీలో రూ.10 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్
- ☞ 2029 నాటికి 20 వేలకు పైగా స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాల కల్పన ధ్యేయమన్న లోకేశ్
- ☞ ఇన్నోవేషన్లను ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు
- ☞ స్టార్టప్‌లకు ప్రభుత్వమే తొలి కస్టమర్‌గా ఉంటుందని ప్రకటన
- ☞ మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో కీలక ఒప్పందాలు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ల హబ్‌గా, దేశానికి టెక్ రాజధానిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. "కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త" అన్నదే తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిందని తెలిపా రు.సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో 'ఆర్ టిఐహెచ్-వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్' అంశంపై జరిగిన సదస్సులో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2029 నాటికి రాష్ట్రాన్ని ఇన్నొవేషన్ ఆధారిత వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకు న్నామని తెలిపారు. దీని ద్వారా 20,000కు పైగా స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలు సృష్టించడమే ధ్యేయమని వివరిం చారు. ఇది కేవలం స్టార్టప్‌ల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని, విద్యార్థుల నుంచి ప్రభుత్వ శాఖల వరకు అందరిలోనూ ఇన్నోవేషన్ మైండ్‌సెట్ కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని అన్నారు.ఈ దార్శనికతకు కార్యరూపం ఇచ్చేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పెట్టుబడిదా రులను ఇది ఒకే వేదికపైకి తెస్తుందన్నారు. స్టార్టప్‌లకు ప్రభుత్వమే తొలి కస్టమర్‌గా ఉంటుందని, ప్రభుత్వ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు హ్యాకథాన్‌లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ లక్ష్యాల సాధన కోసమే 'ఏపీ ఇన్నోవేషన్ %ఉ% స్టార్టప్ పాలసీ 2024'ను ప్రవేశపెట్టినట్టు లోకేశ్ వెల్లడించారు.

**మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూ**

ఈ కార్యక్రమం సందర్భంగా మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) జరిగాయి. ముఖ్యంగా ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.10,000 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా, స్టార్టప్ యూఏఈ, క్వాంటమ్ ఏఐ, ఏపీ వాగ వంటి ఇతర సంస్థలతోనూ ఒప్పందాలు కుదిరాయి. ఈ కార్యక్రమంలో ఆర్ టీఐహెచ్ సీఈఓ ధాత్రి రెడ్డి, టాటా ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి అరోరా తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల ఫలితాలు.. కేసీ వేణుగోపాల్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితం నమ్మశక్యంగా లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఫలితాలను విశ్లేషించి, సమీక్షిస్తామని తెలిపారు. అనంతరం చట్టపరంగా ముందుకు వెళతామని ఆయన స్పష్టం చేశారు.బీహార్ ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి కలిసికట్టుగా చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ విషయమై ఇప్పటికే ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్‌ను సంప్రదించినట్లు తెలిపారు. బీహార్‌లో ఓటమి నేపథ్యంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ... ఖర్గే నివాసంలో సమావేశం నిర్వహించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన మహాఘట్‌బంధన్ కేవలం 35 స్థానాలతో సరిపెట్టుకుంది. బీజేపీ-జేడీయూ నేతృత్వంలోని ఎన్డీయే 200కు పైగా స్థానాలు గెలుచుకుంది.

## అది మాకు గుణపాఠం: స్టాలిన్

- ⊙ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం
- ⊙ ప్రతిపక్ష ఇండియా కూటమికి ఎదురుదెబ్బ
- ⊙ ఫలితాల నుంచి ఎంతో నేర్చుకోవాలన్న స్టాలిన్



న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. ఈ ఎన్నికల ఫలితాలు 'ఇండియా' కూటమికి ఒక పాఠం లాంటివని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేస్తూనే, కూటమి ఓటమిపై తన అభిప్రాయాలను వెల్లడించారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 243 స్థానాలకు గాను ఎన్డీఏ కూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. మరోవైపు, అధికారమే లక్ష్యంగా బరిలోకి దిగిన మహాఘఠ్‌బంధన్ కేవలం 34 సీట్లకే పరిమితమై ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో స్టాలిన్ ఎక్స్ వేదికగా స్పందించారు."బీహార్‌లో విజయం సాధించిన నితీశ్ కుమార్‌కు అభినందనలు. గట్టిగా పోరాడిన తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను. ఎన్నికల ఫలితాలు అనేవి సంక్షేమ పథకాలు, సరైన పొత్తులు, రాజకీయ సందేశంపై ఆధారపడి ఉంటాయి. ఈ ఫలితాలు ఇండియా కూటమికి ఒక పాఠం. దీని నుంచి మనం ఎంతో నేర్చుకోవాలి" అని స్టాలిన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన నేతలు ఉన్నారని, సవాళ్లను అధిగమించే వ్యూహాలను వారు రచిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో ఎన్నికల సంఘం (ఈసీ) పనితీరుపై స్టాలిన్ విమర్శలు గుప్పించారు. ఈసీపై వస్తున్న ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేమని, దాని ప్రతిష్ట దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. జాతీయ రాజకీయాల్లో స్టాలిన్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## ఓటు హక్కు: జెన్ జెడ్ యువతకు నటుడు విజయ్ కీలక సందేశం



న్యూఢిల్లీ: ఎస్ఐఆర్ అంశంలో ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రజలలో గందరగోళం నెలకొందని టీవీకే అధినేత, ప్రముఖ నటుడు విజయ్ అన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ప్రజలు, ముఖ్యంగా జెన్-జెడ్ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్ తర్వాత నవీకరించబడిన ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని కోరారు.భారత రాజ్యాంగం ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో ఓటు హక్కు ఒకటని విజయ్ పేర్కొన్నారు. ఈ దేశ పౌరుడిగా జీవించేందుకు ఓటు హక్కు చాలా అవసరమని అన్నారు. ఓటు హక్కు లేకపోతే మన ప్రజాస్వామ్యం అసంపూర్ణమే అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్ఐఆర్ నేపథ్యంలో చాలామంది తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ప్రచురించే ఓటరు జాబితాలో మన పేర్లు కనిపిస్తేనే ఓటు వేయగలమని గుర్తుంచుకోవాలని సూచించారు.తమిళనాడులో 6.36 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, కానీ ఎస్ఐఆర్ ప్రక్రియను నెలలోపు ఎలా పూర్తి చేయగలుగుతారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి వరకు తమ పార్టీకి చెందిన చాలామందికి ఫారమ్‌లు అందలేదని అన్నారు. అందుకే ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. భౌతిక ఫారమ్ అందుకోలేని వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్పుడే ఓటరు జాబితాలో మన పేరు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.యువత ఓట్లను తొలగించడానికి ప్రయత్నాలు జరగవచ్చని ఆయన హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో జెన్ జెడ్ ఓటర్లు నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని, అందుకే వారికి జాబితాలో చోటు లేకుండా ప్రయత్నాలు చేయవచ్చని అన్నారు. ఓటు అనేది అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య సాధనమని గుర్తుంచుకోవాలని ఆయన ఉద్బోధించారు. మన ఓటు మన ప్రజాస్వామ్య ఆయుధమని పేర్కొన్నారు. "జెన్ జెడ్ ఒక శక్తి. వారు అప్రమత్తంగా ఉండాలి. అంతా మంచి జరుగుతుంది. విజయం ఖాయం" అని విజయ్ తన వీడియోను ముగించారు.

## ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం నా అదృష్టం: పురందేశ్వరి

- రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి త్వరలో టెండర్లు పిలుస్తామని ప్రకటన
- మొంథా తుపాను నష్టంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించానని వెల్లడి
- గోదావరి పుష్కరాల నిర్వహణపై అధికారులతో సమావేశం



అమరావతి: ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇటీవల కామన్వెల్త్ మహిళా సదస్సులో ఐదు రోజుల పాటు పాల్గొని తిరిగి వచ్చిన ఆమె ఈరోజు రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పురందేశ్వరి పలు జాతీయ, స్థానిక అంశాలపై స్పందించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం ద్వారా ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారని వ్యాఖ్యానించారు.స్థానిక అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ, రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. తన కృషి ఫలితంగా కొవ్వూరులో రెండు రైళ్లు, అనపర్తిలో జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం కల్పించగలిగామని తెలిపారు. పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, మొంథా తుపాను వల్ల కలిగిన నష్టంపై కూడా కేంద్రంతో చర్చించానని ఆమె పేర్కొన్నారు.అనంతరం గోదావరి పుష్కరాల నిర్వహణపై అధికారులతో పురందేశ్వరి సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కర పనులకు సంబంధించిన అంచనాలను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు. శాఖాపరమైన విధానాలపై వారికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

## ఏపీ పాలసీలు అద్భుతం... సీఎం చంద్రబాబును ప్రశంసించిన రేమాండ్స్ గ్రూప్




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి పథంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక టౌన్‌షిప్‌గా ఉన్న శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు వెల్లడించారు. శ్రీసిటీని రాష్ట్ర అభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. సదస్సు రెండో రోజైన శనివారం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై తన దార్శనికతను ఆవిష్కరించారు.సీఐఐ సదస్సు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు, రేమాండ్స్ గ్రూప్‌కు చెందిన 3 ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, శ్రీసిటీలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన 5 కంపెనీలను లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక టౌన్‌షిప్ శ్రీసిటీ. డైకెన్, ఇసుజు, క్యాడ్బరీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇక్కడి నుంచే తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు శ్రీసిటీకి రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలకు చెందిన హెల్త్‌కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాల కంపెనీల నుంచి రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చాం" అని తెలిపారు.గత రెండు రోజులుగా జరిగిన సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, మొత్తంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని చంద్రబాబు వివరించారు. "త్వరలోనే శ్రీసిటీకి మరో 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. రాబోయే రోజుల్లో 50కి పైగా దేశాలకు చెందిన కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగాలు లభించి, శ్రీసిటీ ఒక అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. దీని సమీపంలోనే ఒక ఎయిర్‌స్ట్రిప్ నిర్మించే ఆలోచన కూడా ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం శ్రీసిటీ తరహా మోడల్స్ రాష్ట్రంలో మరిన్ని రావాలి. దేశంలోనే తొలిసారిగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీ ప్రభుత్వం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. 2028 నాటికి శ్రీసిటీని దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**రాయలసీమ అభివృద్ధికి బాటలు.. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం**

రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. "2014-19 మధ్య కాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని సీమకు తెచ్చాం. ఇప్పుడు అదే ప్రాంతంలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు కూడా రాబోతున్నాయి. అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ రావడం శుభపరిణామం. కియా సమీపంలోనే రేమాండ్స్ ఆటో కాంపోనెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. రేమాండ్స్ సంస్థ 2027 నాటికి తమ ప్రాజెక్టులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. విమానాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రేమాండ్స్ ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయం" అని అన్నారు.

**ఏపీ పాలసీలు భేష్: రేమాండ్స్ గ్రూప్ ప్రశంస**

రేమాండ్స్ గ్రూప్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ ప్రతినిధి గౌతమ్ మైనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. "ఏపీలో పరిశ్రమలకు అనుమతులు చాలా వేగంగా లభిస్తున్నాయి. ఇక్కడి పారిశ్రామిక విధానాలు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మేము ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోకి అడుగుపెట్టాం. ఈ రంగాల్లో మా గ్రూప్ మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన వివరించారు.

**రూ.3,500 కోట్లకు పైగా కొత్త పెట్టుబడులు**

రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో మొత్తం రూ.1,201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనుంది. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్లను నెలకొల్పనుంది. వీటి ద్వారా ప్రత్యక్షంగా 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మరోవైపు, శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా రంగాల్లో 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.2,320 కోట్ల విలువైన ఎంఓయూలు కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా మరో 12,365 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, శ్రీసిటీ ఎండీ రవి సానారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని మార్చే ముందు మిమ్మల్ని మీరు మార్చుకోండి: మీలో మార్పు వస్తే దేశంలో మార్పు రావచ్చు..



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 15: పరిశుభ్రమైన జిల్లాగా బాపట్ల జిల్లాను తీర్చిదిద్దేందుకు అందరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను నగరం మండలంలోని 'శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల' నందు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కళాశాలలో ఎన్.సి.సి విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కళాశాల నుండి నగరం ప్రధాన రహదారి కూడలి నుండి కళాశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వివేకానంద మాట్లాడుతూ, స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రతినెల ఒక్కొక్క అంశాన్ని ప్రాతిపదికగా చేపడుతుండగా ఈ నెల వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత అనే అంశంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రపంచాన్ని మార్చే ముందు మిమ్మల్ని మీరు ముందు మార్చుకోండి, మీలో మార్పు వస్తే దేశంలో మార్పు రావచ్చని మహాత్మా గాంధీ తెలిపిన అంశ దృక్పథంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అంశాన్ని తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత అనే అంశం చాలా మంచి అంశమని, ప్రతిరోజు అందరూ శుభ్రంగా స్నానం చేయాలని, వారితోపాటు వారి ఇంటిని వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు శుభ్రంగా ఉంటే మన ఆరోగ్యం బాగుంటుందని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలో నీళ్లకు కొదవలేదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎంతో వైవిధ్యమైన రాష్ట్రమని, ఎక్కడ చూసినా నీళ్ళు పుష్కలంగా ఉంటాయని ఆయన తెలిపారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డిని ఏర్పాటు చేసుకోవాలని,ఎవరు కూడా ఆరుబయట మల విసర్జన చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తి ఇల్లు నిర్మించుకునేటప్పుడు ముందుగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, ఆ తర్వాత మిగిలిన వసతులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో 100% మరుగుదొడ్ల నిర్మాణం చేయాలని ఆయన అన్నారు. మన ఇంటిని మనం ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటున్నామో, అదేవిధంగా మన పరిసారాలను కూడా శుభ్రంగా ఉంచుకుంటూ, మొక్కలు నాటాలని ఆయన అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు, పల్లె పెద్దలు పల్లె ప్రజలకు తెలియజేయాలని, మనం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఎక్కువ సమయం పని చేస్తామని, ఎక్కువ సమయం పని చేస్తే రాష్ట్రం బాగుంటుందని, ఈ దిసెగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తూ, పని చేయిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో కాలువలు ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ క్రింద సోప్ పిట్లు, పశువులకు కంపోస్ట్ ఫీట్లు ఏర్పాటుచేసి సమాజ వ్యక్తిగత పరిశుభ్రతను కాపాడుతుందని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఎవరు ఎలా ఉన్నారో అని తెలుసుకోవాలంటే అతనిని చూసి తెలుసుకోవచ్చని, కార్యాలయమును చూసి ఆ అధికారి యొక్క మనస్తత్వంను తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాల్లో ప్రజలు వ్యక్తిగత, సమాజ పరిసరాల పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారని, వారి ఇంట్లో ఉండే చెత్తను నిర్దిష్టమైన ప్రదేశాలలో ఉంచుతారని, చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయరని ఆదిశగా మనలోను చైతన్యం రావాలని ఆయన అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, యుక్త వయసులో బాలికలలో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బాలికలకు జిల్లా వైద్యాధికారి వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అమ్మాయిలు, అబ్బాయిలు ఒకటేనని ఆయన అన్నారు. అమ్మాయిలు బాగా చదువుకొని పై స్థాయిలకు



ఎదగాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వృత్తి నుండి సివిల్స్ కు వచ్చానని, డాక్టర్ గా పనిచేసేటప్పుడు 97 ప్రసూతి కేసులకు హాజరైనారని ఆయన తెలిపారు. మహిళలకు ప్రతి నెల వచ్చే ఋతుక్రమంలో రక్తం ఎక్కువగా కోల్పోతారని, మహిళలు మంచి ఆహారం తీసుకోవాలని, మీకు వచ్చే సమస్యలను గోప్యంగా ఉంచకుండా, తల్లికి,స్నేహితులకు చెప్పుకొని వాటిని అధిగమించాలని ఆయన తెలిపారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విద్యార్థినులు అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. ప్రతిరోజు మన ఏ పని చేసినా ఆరోగ్యం గురించి ఆలోచిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ఆరోగ్యం గురించి ఆలోచించినప్పుడు మంచి ఆహారం తీసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నపాటి వ్యాధులకు గురికాకుండా అందరం ఆహారం తీసుకోబోయే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని ఆయన అన్నారు. చేతులను ఎప్పుడు ఏ విధంగా ఎలా శుభ్రపరచుకోవాలి అనే విషయమై కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతుల శుభ్రత - ఆరోగ్యానికి భద్రత అనే కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు, విద్యార్థులచే ఆయన ప్రతిజ్ఞ చేయించారు. బాపట్ల జిల్లా టూరిజంకు ప్రసిద్ధి చెందిందని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లాలో సూర్యలంక బీచ్, రామాపురం బీచ్ లకు ఎక్కువగా పర్యాటకులు వస్తుంటారని, అక్కడ రిసార్ట్లు బాగా అభివృద్ధి చెందాయని, పరిసరాలను ఎల్లవేళలా పరిశ్రమంగా ఉంచి, పర్యాటకులను ఆకర్షించాలని ఆయన అన్నారు. పర్యాటకులు ఎక్కువగా జిల్లాకు విచ్చేసినప్పుడు ఆదాయం పెరుగుతుందని తద్వారా జీడీపీ రేటు పెరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం నగరం మండలంలోని గౌడు పాలెం లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద నిర్మించిన గోకులం షెడ్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గోకులం షెడ్డు లబ్ధిదారులతో ప్రారంభోత్సవం చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు ఉప్పాళ్ళ చెన్నకేశవులతో వారి యొక్క స్థితిగతులను, వారికి గల పశువుల వివరాలను, గోమూత్ర నిల్వ చేసే ట్యాంకులను ఆయన పరిశీలించారు. నగరం మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనుల వివరాల పై ఎంపీడీవో ను ఆయన ఆరా తీశారు. అనంతరం గాలివారిపాలెం లో వరి పొలంలో ఏర్పాటుచేసిన మామిడి చెట్ల ఉద్యానవన పంటను ఆయన పరిశీలించారు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, జిల్లా అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడినా, కలిగి ఉన్నా కఠిన చర్యలు తప్పవు.. ఎస్పీ ఉమామహేశ్వర్

- గంజాయి, హెరాయిన్ ఇతర మాదకద్రవ్యాలను గుర్తించడం సులభతరం
- కేసుల దర్యాప్తు వేగవంతంగా నిర్వహించడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది




రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 15: జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడినా, కలిగి ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. గంజాయి, హెరాయిన్ వంటి ఇతర మాదకద్రవ్యాలను సులభంగా గుర్తించేందుకు ఉపయుక్తంగా ఉండే డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈగిల్ సెల్ విభాగం వారు బాపట్ల జిల్లాకు కేటాయించారు. జిల్లా ఎస్పీ డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం ఓపెన్ చేసి పరిశీలించారు. కిట్‌ను ఏ విధంగా వినియోగించుకోవాలి, గంజాయి, హెరాయిన్ వంటి ఇతర మాదకద్రవ్యాలను ఏ విధంగా గుర్తిస్తుంది తదితర విషయాల గురించి ఆరా తీసి, క్లూస్ టీమ్ బృందానికి తగిన సూచనలు తెలిపారు. యువత ఉజ్వల భవిష్యత్తును అంధకారంగా మారుస్తున్న మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కార్యాచరణను రూపొందించామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడినా, వాటిని కలిగి ఉన్నా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు తమ స్వలాభం కోసం గంజాయి వంటి మాదకద్రవ్యాలను ద్రవ రూపాల్లో, చాక్లెట్‌లాంటి పదార్థాల లాగా తయారుచేసి రవాణా విక్రయాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. అటువంటి వాటిని సైతం డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ల సహాయంతో సులభంగా పరీక్షించి నిర్ధారించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. క్లూస్ టీమ్ కు చెందిన సిబ్బందికి గంజాయి, హెరాయిన్ వంటి ఇతర మాదకద్రవ్యాలను కిట్ ద్వారా పరీక్షించడానికి తగిన శిక్షణ పొందడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్న క్లూస్ టీమ్ వాటిని పరీక్షించి ఇచ్చే నివేదిక ద్వారా మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసుల దర్యాప్తును వేగవంతంగా నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి-2 ఇన్‌స్పెక్టర్ ఎం. రాంబాబు, క్లూస్ టీమ్ ఎస్ఐ కె. వెంకటేష్, ఈగిల్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ





రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 15: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కుమారుని వివాహ రిసెప్షన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆదివారం విచ్చేయునున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ శనివారం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు తెలిపారు. గవర్నర్ కాన్వాయ్ వచ్చు మార్గాన్ని, తిరిగి వెళ్ళు మార్గాన్ని, రిసెప్షన్ వేదికను, పార్కింగ్ ప్రదేశాలను, బస చేసే ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. రిసెప్షన్‌కు వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. విఐపీ కాన్వాయ్ వచ్చు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా పరంగా తీసుకోవలసిన పలు ముందస్తు చర్యల గురించి పోలీసు అధికారులు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించారు. గవర్నర్ పర్యటన నిమిత్తం పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, బాపట్ల ఆర్డీవో గ్లోరియా, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి. నారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, బాపట్ల రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర




రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 15: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని శనివారం 18వ వార్డు తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రభుత్వ ప్రోత్సహిత శుభ్రత కార్యక్రమాలను ప్రజల్లో మరింత విస్తరించడం లక్ష్యంగా నిర్వహించబడుతోంది. కార్యక్రమానికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని తహసిల్దార్ శ్రీమతి షేక్ సలీమా సమర్థంగా సమన్వయం చేశారు. ముందుగా వేగేశన నరేంద్ర వర్మ తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ తమ వంతు చేయాలని సూచించారు. మొక్కలను నాటడం ఒక్కరోజు పని కాదని, వాటిని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాసం ముఖ్యాంశంగా నిర్ణయించిన "మన పరిశుభ్రత %-% మన ఆరోగ్యం" పై వివరంగా చెప్పారు. పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను ప్రస్తావిస్తూ, ఇంటి పరిసరాల స్వచ్ఛత, వ్యక్తిగత పరిశుభ్రత, చెత్తను సాగదీయకుండా నిర్వహించడం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు అందించారు. ప్రభుత్వ సూత్రాలను సక్రమంగా అమలు చేసేందుకు ప్రజలు, అధికారులు, స్థానిక సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సభ అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రమైన పరిసరాలు మన ఆరోగ్యానికి, పిల్లల భవిష్యత్తుకు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ అవగాహనతో ముందుకు రావాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, పురపాలక కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు పలువురు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు తహసిల్దార్ కార్యాలయ పరిసరాల్లో చేపట్టిన పరిశుభ్రత చర్యలను సమీక్షించి, అవసరమైన మార్పులు, సవరణలను సూచించారు.



# ఏళ్లకు పైగా సేవలందించిన ఆ రైల్వే స్టేషన్ బిల్డింగ్ కూల్చివేత.. ఇకపై కనిపించదు

హైదరాబాద్: మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ పాత భవనం కూల్చివేతకు సిద్ధమైంది. 32 ఏళ్లుగా ప్రయాణికులకు సేవలందించిన ఈ బిల్డింగ్ స్థానంలో కొత్తది నిర్మించనున్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద మహబూబ్‌నగర్ ఎంపిక కావడంతో ఈ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. తాత్కాలిక కౌంటర్లలో సేవలు అందుబాటులో ఉంటాయని, కొత్త నిర్మాణం 8 నెలల్లో పూర్తవుతుందని అధికారులు తెలిపారు.తెలంగాణలో సుమారు 30 ఏళ్లకు పైగా ప్రయాణికులకు సేవలందించిన ఒక రైల్వే స్టేషన్ బిల్డింగ్ నేలమట్టం కాబోతుంది. దాన్ని కూల్చి వేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీంతో 32 ఏళ్లుగా ప్రజలకు సేవలందించిన ఆ రైల్వే స్టేషన్ భవనం ఇకపై ప్రజలకు కనిపించదు. ఇంతకు ఆ రైల్వే బిల్డింగ్ ఎక్కడ ఉంది.. మరి ఎందుకు దాన్ని కూల్చి వేస్తున్నారు వంటి వివరాలు తెలియాలంటే..32 సంవత్సరాల పాటు మహబూబ్‌నగర్ ప్రజలకు, ప్రయాణికులకు సేవలందించిన.. మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ మెయిన్ ఎంట్రెన్స్ డోర్ ఉన్న పాత బిల్డింగ్ ఇకపై కనిపించదు. మరో రెండు, మూడు రోజుల్లో దీన్ని కూల్చి వేయబోతున్నారు. ఈ రైల్వే బిల్డింగ్ సుమారు 30 ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తూ వస్తోంది. మరి ఇప్పుడు దీన్ని ఎందుకు కూల్చి వేస్తున్నారు అంటే దీని స్థానంలో కొత్త బిల్డింగ్ నిర్మించబోతున్నారు. అందుకోసం ఈ పాత భవనాన్ని తొలగిస్తున్నారు. దీంతో ఇక్కడి వివిధ విభాగాలను తాత్కాలిక భవనాల్లోకి మార్చబోతున్నారు.వాస్తవానికి ఇక్కడ నిజాం గ్యారంటీడ్ రైల్వేలైన్ ఏర్పాటు చేసిన సమయంలోనే బిల్డింగ్ నిర్మించారు. ఆ పాత భవనాన్ని.. 32 సంవత్సరాల క్రితం అనగా.. 1993లో బ్రాడ్‌గేజీ ఏర్పాటు సమయంలో తొలగించి.. వాటి స్థానంలో ప్రస్తుతం ఉన్న భవనాలు నిర్మించారు. మరి ఇప్పుడు ఎందుకు ఈ భవనాన్ని కూల్చి వేస్తున్నారు అంటే..తాజాగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడం కోసం.. అలానే వాటిని ఆదునికీకరణ చేయడం కోసం అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఈ పథకం కింద మహబూబ్‌నగర్ ఎంపికైంది. ప్రస్తుతం ఇక్కడ అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయి. దీనిలో భాగంగానే ఇక్కడ ప్రస్తుతం ఉన్న బిల్డింగ్‌ను కూల్చి దాని స్థానంలో కొత్తది నిర్మించబోతున్నారు.ఈక్రమంలో ఇక్కడున్న రైల్వే బుకింగ్ కౌంటర్, ఎంక్వైరీ కౌంటర్లను స్టేషన్‌కు కుడివైపున ఉన్న రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) పోలీసు స్టేషన్ వెనకాల ఉన్న తాత్కాలిక భవనంలోకి మార్చబోతున్నారు. అలానే రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను.. రైల్వే మెయిల్ ఆఫీసు బిల్డింగ్‌లో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం పక్కన ఏర్పాటు చేశారు. రెండు మూడు రోజుల్లో ఈ కొత్త కౌంటర్లు అందుబాటులోకి రాబోతున్నాయి. నూతన భవనం నిర్మాణానికి 8 నెలల సమయం గడువు ఇచ్చారు. అప్పటి వరకు




తాత్కాలిక కౌంటర్లలోనే ఆయా సేవలు అందుబాటులో ఉంటాయని.. ప్రయాణికులు వీటిని గమనించాలని అధికారులు సూచించారు.

## ఆ కష్టాలు తీరినట్లే.. రూ.295 కోట్లతో 26 గోదాముల నిర్మాణం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ఈక్రమంలో ధాన్యం నిల్వ పెద్ద సమస్యగా మారింది. దీన్ని అధిగమించడానికి ప్రభుత్వం రూ.295 కోట్లతో 26 అధునాతన గోదాములను నిర్మించాలని నిర్ణయించింది. ఈ హైటెక్ గోదాములను సరకుల భద్రత, రవాణాకు అనుకూలంగా, పర్యావరణ హితంగా మాత్రమే కాక.. సౌర విద్యుత్, డిజిటల్ సాంకేతికతతో నిర్మించబోతున్నారు. ఇవి అందుబాటులోకి వస్తే ధాన్యం తడిసిపోవడం, తేమ పెరగడం వంటి సమస్యలు తీరతాయి అంటున్నారు. ఆ వివరాలు..గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి భారీగా పెరిగింది. గడిచిన రెండు, మూడు సంవత్సరాల్లోనే.. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 3 రెట్లు పెరిగింది. ఒక్క 2024-25 సంవత్సరంలోనే రాష్ట్రంలో 190 లక్షల టన్నుల ధాన్యం, 30 లక్షల టన్నుల మక్కలు, 28 లక్షల టన్నుల పత్తితో పాటు.. 20 లక్షల టన్నుల ఇతర పంటల దిగుబడి వచ్చింది. పంటలు ఇంత భారీ స్థాయిలో ఉత్పత్తి అయినా రైతులకు పెద్దగా లాభం కలగడం లేదు. అందుకు కారణం.. ఇంత భారీ స్థాయిలో ఉత్పత్తి అయిన పంటను కాపుడుకునేందుకు.. నిల్వ చేసుకునేందుకు రాష్ట్రంలో సరిపడా గోదాములు లేవు. దీనివల్ల పంట ఉత్పత్తి పెరిగినా సరే.. ప్రతి సంవత్సరం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. సరిగా పంట చేతికొచ్చి సమయానికి అకాల వర్షాలు కురిసి పంట తడిసిపోవడం, తేమ పెరగడం మాత్రమే కాక.. ఎలుకలు, పురుగులతో తీవ్రంగా నష్టాలు జరుగుతున్నాయి. దీని వల్ల రైతులకు మాత్రమే కాక ప్రభుత్వానికి కూడా భారీ స్థాయిలో నష్టం కలుగుతుంది. ఈక్రమంలో ఈ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం.. రూ.295 కోట్లతో 26 అధునాతన గోదాములను నిర్మించాలని నిర్ణయించింది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో 253 గోదాములున్నాయి. వీటి సామర్థ్యం 24.59 లక్షల టన్నులు. అయితే ఇవన్నీ సంప్రదాయ నమూనాలో నిర్మించడంలో.. నిల్వ సమయంలో అనేక సమస్యలున్నాయి. పోనీ వీటిల్లో ఆధునిక సౌకర్యాలను కల్పించాలన్నా వీలవ్వడం లేదు. అందుకే ప్రభుత్వం నూతనంగా అధునాతన గోదాములు నిర్మించాలని భావిస్తోంది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 26 ప్రాంతాల్లో.. 2.91 లక్షల టన్నుల సామర్థ్యంతో హైటెక్ గోదాములను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ కొత్త గోదాములు సరకుల భద్రతకు, రవాణాకు అనుకూలంగా ఉండబోతున్నాయి అంటున్నారు. వీటిల్లో కొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించబోతుండగా.. మిగిలిన వాటిని.. నాబార్డు నిధులతో నిర్మంచబోతున్నారు.మొత్తం 26 గోదాముల నిర్మాణంలో.. 12 గోడౌన్లను రూ.155.68 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించబోతున్నారు. వీటి సామర్థ్యం 1.51 లక్షల టన్నులు. వీటిని నల్లగొండ జిల్లా దేవరకొండ, ఖమ్మం జిల్లా అల్లిపురం, ఎర్రబోయినపల్లి, మెదక్ జిల్లా అక్కన్నపేట, ములుగు జిల్లా తాడ్వాయి, మంచిర్యాల జిల్లా మోదెల, హనుమకొండ జిల్లా వంగర, పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్, కరీంనగర్ జిల్లా లాపపల్లి, నుస్తులాపూర్, ఉల్లంపల్లి, వికారాబాద్ జిల్లా దుద్యాలలో వీటిని నిర్మించబోతున్నారు.మిగిలిన 14 గోదాములను రూ.140 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించబోతున్నారు. వీటి నిల్వ సామర్థ్యం 1.40 టన్నులు. జనగామ జిల్లా రామచంద్రగూడెం, సంగారెడ్డి జిల్లా బాచుపల్లి, జగిత్యాల జిల్లాలోని చెప్యాల, మల్యాల, మెదక్ జిల్లా ఝరాసంగం, మహబూబాబాద్ జిల్లా తోడేళ్లగూడెం, కొత్తగూడ, కామారెడ్డి జిల్లా జుక్కల్, మహ్మద్‌నగర్, మాల్‌తుమ్మెద, ఖమ్మం జిల్లా కమలాపూర్, వెంకటాయపాలెం, పెద్దపల్లి జిల్లా ధరియాపూర్, నాగర్‌కర్నూల్ జిల్లా పులిజాలలో వీటిని నిర్మించబోతున్నారు.నిల్వ చేసే సరకులకు ఎలుకలు, చీడపీడల సమస్య లేకుండా... గాలి వెలుతురు బాగా వచ్చేలా నిల్వల వృథాను నివారించేలా పర్యావరణ అనుకూలంగా నిర్మించనున్నారు. అన్ని గోడౌన్ల పైకప్పు, ఖాళీ ప్రదేశాల మీద సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. అలానే సరకులను తీసుకురావడం, తరలించడానికి వీలుగా విశాలమైన దారులుండనున్నాయి. ఏఐ, డిజిటల్ సాంకేతికతకు అనువుగా కేబుల్ నెట్‌వర్క్, సీసీ కెమెరాలు, సెన్సర్లను ఏర్పాటు చేస్తారు. త్వరోలనే వీటి నిర్మాణం ప్రారంభించబోతున్నారు.

## మరోసారి హరీష్ రావును టార్గెట్ చేసిన కవిత.. మోసం చేశారంటూ కామెంట్స్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నేతలు ఎవరైనా సరే ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని, లేదంటే ఫలితాలు ఇలాగే ఉంటాయన్నారు. ఈసందర్భంగా కవిత మరోసారి హరీష్ రావు, బీఆర్ఎస్ అగ్ర నేతల మీద సంచలన ఆరోపణలు చేశారు. వీరంతా కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. మెదక్ జిల్లాలో వైద్య సేవలు, సాగునీరు, పాడి రైతులకు న్యాయం జరగడం లేదని కవిత విమర్శించారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి హరీష్ రావు మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. అలానే జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా పని చేస్తేనే ఫలితం ఉంటుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో హరీష్ రావు బీఆర్ఎస్‌ను మోసం చేశారని కవిత ఆరోపించారు. ఒక్క సభ విజయవంతం కాగానే.. ఇక ప్రచారం ఆపేశారని గుర్తు చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటే సరిపోదన్నారు. కిందిస్థాయిలో పట్టించుకోలేదని.. సోషల్ మీడియాలో కృష్ణార్జులమని చెప్పుకోవడం కాదు.. బయట కూడా అదే



స్థాయిలో పని చేయాలని కవిత సూచించారు. అలానే బీఆర్ఎస్ నేతలు.. కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి.. ఆయనను మోసం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.మెదక్ జిల్లాలో తెలంగాణ జాగృతి జనంబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హరీష్ రావు మీద సంచలన ఆరోపణలు చేశారు. ఈ ప్రాంతంనుంచి హరీష్ రావు మంత్రిగా బాధ్యతలు చేపట్టినా సరే.. పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మెదక్ జిల్లాలో వైద్య సేవలు సరిగా లేవని.. జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కవిత అభిప్రాయపడ్డారు. అలానే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు.. మెదక్ జిల్లాలో మినీ ట్యాంక్‌బండ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ దాన్ని గాలికి వదిలేశారు.. ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలే దన్నారు. అలానే జిల్లాలోని రైతులకు సాగునీరందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అలానే మెదక్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాడి రైతులకు న్యాయం జరగడం లేదని కవిత ఆరోపించారు. ఇందుకు కారణం మాజీ మంత్రి హరీష్ రావుని తెలిపారు. ఆయన బినామీలే పాల వ్యాపారం కొనసాగిస్తున్నారని.. దీని వల్ల గ్రామీణ పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కవిత మండిపడ్డారు. అలానే జిల్లాలో చాలా మంది నిరుద్యోగులను మోసం చేశారు. ఒక్కో ఉద్యోగం కోసం వారి వద్ద నుంచి రూ.2.50 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. మెదక్‌లో కొన్ని శాఖల్లో ఉద్యోగులు, సిబ్బంది కొరత ఉందని.. వెంటనే భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో వారికి తీపికబురు.. రూ. 548కోట్లు విడుదల, హమ్మయ్యా కష్టాలు తీరిపోయాయి

అమరావతి : స్థానిక సంస్థలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.548.28 కోట్ల నిధులను విడుదల చేసింది. జిల్లా, మండల పరిషత్‌లు, గ్రామ పంచాయతీలకు ఈ నిధులు కేటాయించారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన రూ.410 కోట్లతో పాటు ఈ నిధులు పంచాయతీరాజ్ సంస్థలకు లబ్ధి చేకూరుస్తాయి. నర్సరీలు, సీడ్ గార్డెన్ల ఏర్పాటుకు రూ.2.40 కోట్లు కూడా విడుదలయ్యాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు మరోసారి తీపికబురు చెప్పింది. 15వ ఆర్థిక సంఘం స్థానిక సంస్థలకు రూ.548.28 కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. టైడ్ గ్రాంట్ కింద జిల్లా, మండల పరిషత్‌లు, గ్రామ పంచాయతీలకు 2025-26 సంవత్సరానికి కేటాయించింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కేంద్రం 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధులను విడుదల చేసింది. ఏపీ పంచాయతీరాజ్ సంస్థలకు రూ.410 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో 13 జిల్లా పరిషత్‌లు, 650 మండల పరిషత్‌లు, 13,092 పంచాయతీలకు లబ్ధి చేకూరింది. ఇటీవల ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ ఢిల్లీలో పర్యటించారు. ఆయన ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. కేంద్ర పథకాల ద్వారా మున్సిపల్ శాఖకు సంబంధించి రావాల్సిన నిధుల కేటాయింపు, విడుదలపై కేంద్రమంత్రితో చర్చించారు. 15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు, అమృత్ పథకం నిధులు విడుదల చేయాలని మంత్రి నారాయణ కోరారు. మంత్రి నారాయణ రిక్వెస్ట్‌పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. ఏపీ ప్రభుత్వం కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ నిధులపై ఫోకస్ పెట్టారు.

రూ.2.40 కోట్లు విడుదలకు గ్రీన్‌సిగ్నల్

నర్సరీ, సీడ్ గార్డెన్‌ల ఏర్పాటుకు రూ.2.40 కోట్లు విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా కృషోన్నతి యోజన పథకం కింద నర్సరీలు, సీడ్ గార్డెన్‌లు ఏర్పాటు చేయడానికి ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం పరిపాలన అనుమతులిచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల



బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గడువును ప్రభుత్వం పొడిగించింది. గతేడాది మార్చి 31తో ఈ గడువు ముగియగా.. తాజాగా దాన్ని 2026 మార్చి 31 వరకు పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## విశాఖ సీఐఐ సదస్సులో నోరూరించే వెజ్, నాన్‌వెజ్ వంటకాలు.. ఫుడ్ మెనూ చూస్తే మతిపోతుంది

విశాఖపట్నం : విశాఖపట్నంలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో అతిథులకు ఆంధ్రా రుచులతో భోజనాలు ఏర్పాటు చేశారు. అచ్చమైన ఆంధ్రా రుచులు విదేశీయులను సైతం ఆకట్టుకున్నాయి. మొత్తం 3 వేల మందికి 20 రకాల వంటకాలతో విందు ఏర్పాటు చేయగా, ముఖ్యంగా సాంప్రదాయ స్వీట్లైన అరిసెలు, పూతరేకులు, కాజా వంటివి విదేశీయులను అమితంగా ఆకట్టుకున్నాయి. చంద్రబాబుతో పాటు పలువురు ప్రముఖులు ఈ విందును ఆస్వాదించారు. విశాఖపట్నంలోని ఆంధ్రయ యూనివర్శిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసి సీఐఐ భాగస్వామ్య సదస్సు సందడిగా సాగుతోంది. శుక్రవారం, శనివారం ఈ సదస్సు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సుకు హాజరైన ప్రముఖులు, అతిథులకు అదిరిపోయే ఆంధ్రా వంటకాలతో విందు ఇచ్చారు. విశాఖలో సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి వచ్చిన అతిథులను అచ్చమైన ఆంధ్రా రుచుల ఘుమఘుమలు ఆకట్టుకున్నాయి. విశాఖ సదస్సులో దాదాపు 3 వేల మందికి 20 రకాలకు పైగా వంటకాలతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఆంధ్రా రుచులు బావున్నాయంటూ పలువురు కితాబిచ్చారు.సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఏయూ గ్రౌండ్‌లో ప్రత్యేక హాల్‌లో భోజనాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ మూడు వేర్వేరు చోట్ల భోజన ఏర్పాట్లు చేశారు. అందరికీ ఒకే రకమైన మెనూను పాటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పారిశ్రామిక



దిగ్గజాలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, కేంద్ర ప్రభుత్వ అధికారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మెనూలో సలాడ్స్‌తో ప్రారంభించి.. మెయిన్ వంటకాలలో గుంటూరు మిరపకాయ కోడికూర, గ్రిల్డ్ ఫిష్, పులిహోర, దద్ధోజనం, అరికెల కిచిడి, హైదరాబాదీ మటన్ థమ్ బిర్యానీ, పులావ్ వంటివి అందించారు.అంతేకాదు రోటీ, నాన్స్, స్టీమ్డ్ రైస్‌తో పాటు గుత్తి వంకాయ, ఆవకాయ పప్పు, సాంబారు, రసం, దాల్ తడకా, పెరుగు ఉన్నాయి. అలాగే ఉలవచారు, గోంగూర ఉల్లి పచ్చడి, మజ్జిగ పులుసు, బీరకాయ, టమాటా రోటి పచ్చడి, పప్పులపొడి-నెయ్యి, అప్పడాలు, మామిడికాయ పచ్చడి వంటివి కూడా మెనూలో ఉన్నాయి. విదేశీ ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. ఆ మెనూలో ఆంధ్ర సంప్రదాయ వంటకాలను చేర్చారు.గతంలో జరిగిన పెట్టుబడి సదస్సులో జరిగిన సంఘటనల దృష్ట్యా ఈసారి యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఈసారి యంత్రాంగం ప్రతి విషయంలోనూ అప్రమత్తతతో వ్యవహరించింది. ప్రత్యేకంగా విదేశీ ప్రతినిధుల కోసం లైవ్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. డెజర్ట్‌ల విభాగంలో ఫ్రూట్ సలాడ్‌తో పాటు నాలుగు రకాల ఐస్‌క్రీమ్‌లను రుచి చూసేందుకు అందుబాటులో ఉంచారు. అయితే అందరి దృష్టినీ ఆకర్షించింది మాత్రం “ఆంధ్ర డెజర్ట్ కౌంటర్”.ఇక్కడ అరిసెలు, పూతరేకులు, కాకినాడ కాజా, సున్నుండలు, పప్పుండలు వంటి సాంప్రదాయ ఆంధ్ర స్వీట్లు ప్రత్యేకంగా సిద్ధం చేశారు. ఆశ్చర్యకరంగా చాలా మంది విదేశీయులు ఐస్‌క్రీమ్‌ల కంటే ఈ ఆంధ్ర డెజర్ట్‌లనే ఎక్కువగా రుచి చూశారు. ఈ భోజనాల ఏర్పాట్లను జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ పర్యవేక్షించారు. డీసీఎస్ఓ భాస్కర్‌రావు, ఇతర అధికారులు కూడా ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్నారు. అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఉదయం నుంచి సాయంత్రం వరకు టీ, కాఫీలను అందుబాటులో ఉంచారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# మహిళల ఖాతాల్లో రూ 10 వేలు - జగన్ పై కూటమి బ్రహ్మాస్త్రం, గేమ్ ఛేంజర్..!



అమరావతి :ఎన్డీఏ ఆపరేషన్ 2029 మొదలు పెట్టింది. తిరిగి అధికారంలోకి వచ్చేందుకు గతం కంటే భిన్నం గా ప్రజాకర్షక నిర్ణయాలకు మొగ్గు చూపుతుంది. వరుసగా హర్యానా, మహారాష్ట్ర తాజాగా బీహార్ లో విజయం సాధించిన ఎన్డీఏ కొత్త వ్యూహాలు సిద్దం చేస్తోంది. ప్రజానాడి పట్టుకోవటంలో సక్సెస్ అయిన ఎన్డీఏ నేతలు.. ఎక్కడ ఏ అస్త్రం ప్రయోగించాలో అదే చేస్తున్నారు. 2029 లో ఏపీలో తిరిగి అధికారం నిలబెట్టుకోవటానికి ఇప్పటికే ఎన్డీఏ టీం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా భారీ ఆకర్షక పథకం వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. మరి..అదే జరిగితే జగన్ కు ఆప్షన్ ఏంటి... బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు భారీ విజయం దక్కింది. మహిళా ఓటర్లే ఈ విజయానికి కారణమని ఫలితాల సరళి స్పష్టం చేసింది. ఎన్నికల షెడ్యూల్ కు ముందుగానే నితీశ్ సర్కార్ పెద్ద సంఖ్య లో ఉన్న మహిళలను తమ వైపు తిప్పుకోవటానికి ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకం తీసుకొచ్చారు. ఈ పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు చేసారు. ఈ నిర్ణయమే తాజా గా నితీశ్ కు మళ్లీ బంపర్ మెజార్టీతో అధికారం నిలబెట్టింది.డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంతో మోదీ - రాష్ట్రాల్లోని ఎన్డీఏ మిత్రులు ప్రజల్లోకి వెళ్తున్నారు. ఈ పథకం తదుపరి దశల్లో వారు రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంటుంది. పలు రంగాల్లో మహిళలకు ఆర్థిక సాయం అందిస్తారు. మహిళల ఆర్థిక కార్యకలాపాలకు సహాయ, సహకారాలు అందిస్తారు. అవసరమైన శిక్షణ కూడా కల్పిస్తారు. ఈ పథకం పైన ఇప్పుడు ఎన్డీఏ మిత్రపక్షాలు తమ రాష్ట్రాల్లో అమలుకు సాధ్యాసాధ్యాల పై ఫోకస్ చేసారు. అయితే.. ఈ పథకం ద్వారా వచ్చే ఫలితం చూసిన తరువాత అమలుకు నిర్ణయించే ఆలోచన చేయగా.. ఇప్పుడు ఇదే బీహార్ లో అధికారం నిలబెట్టింది. ఇక.. ఇప్పుడు ఈ పథకం పైన చర్చ మొదలైంది. ఏపీలో 2024 ఎన్నికల్లోనూ జగన్ పైన వ్యతిరేకతతో పాటుగా సూపర్ సిక్స్ హామీలు కూటమిని గెలిపించాయి.ఏపీలో ఇప్పటికే భారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఆర్దికంగా ఈ పథకాల నిర్వహణ భారంగా మారింది. ఇంకా కూటమి ప్రభుత్వం మహిళలకు రూ 1500 చొప్పున ఇస్తామని చెప్పిన హామీ అమలు కావాల్సి ఉంది. అయితే, రాజకీయంగా ఎన్నికల్లో మరింత ఆకర్షణీయంగా హామీలు ఇస్తేనే తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందనే విశ్లేషణలు ఉన్నాయి. దీంతో.. అధికారం లో ఉన్న కూటమి ప్రభుత్వం నితీశ్ తరహాలోనే ఈ పథకం అమలుకు ఛాన్స్ ఉందనే చర్చ ఇప్పటికే వినిపిస్తోంది. మరి.. అధికారంలో ఉన్న కూటమి అదే నిర్ణయం అమలు చేయటం జరిగితే.. ఈ సారి అధికారం తమదే అని చెబుతున్న జగన్ కు ఉన్న ప్రత్యామ్నాయం ఏంటనేది ఇప్పుడు రాజకీయంగా చర్చ జరుగుతోంది. అయితే.. అసలు ఈ పథకం ఏపీలో ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో సాధ్యమేనా.. అమలు చేస్తారా.. ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది వచ్చే ఎన్నికల్లో గేమ్ ఛేంజర్ గా మారటం ఖాయంగా కనిపిస్తోంది.

# విజయవాడ సింగపూర్ ప్రత్యక్ష విమాన సర్వీసులు..ఒప్పందం కుదిరింది!




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాసులతో పాటు, సింగపూర్ లో ఉన్న ప్రవాసాంధ్రులు సంతోషపడే శుభవార్త చెప్పింది ఏపీ ప్రభుత్వం. ఎంతో కాలంగా వేచి చూస్తున్న సింగపూర్ విజయవాడ అంతర్జాతీయ విమాన సర్వీసు పునః ప్రారంభం అవుతున్నట్టు ఏపీ సర్కార్ ప్రకటించింది. విజయవాడ సింగపూర్ మధ్య ప్రత్యక్ష విమాన ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం పైన సంతకం చేసింది.నిన్న జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో సింగపూర్ హోంమంత్రి మరియు న్యాయమంత్రి కె. షణ్ముగం మరియు సింగపూర్ విదేశాంగమంత్రి గన్ సియో హువాంగ్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వారితో మాట్లాడి ఏపీ మరియు సింగపూర్ ల మధ్య విమాన ఒప్పందం పైన సంతకం చేశారు. దీనిని సాధ్యం చేయడంలో మద్దతు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ విమాన సర్వీసు వల్ల తెలుగు ప్రజలకు సింగపూర్ తో మంచి సంబంధాలు ఏర్పడతాయని, టూరిజం అభివృద్ధికి కూడా ఇది దోహదం చేస్తుందని ఏపీ బస్సులతో పాటు సింగపూర్ లో ఉన్న ప్రవాసాంధ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నేరుగా విజయవాడ సింగపూర్ విమానాలు నడవడం వల్ల ప్రయాణ సమయంలో తగ్గుతుందని ఆడవారి మాటలకు టికెట్ ధరలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.అయితే గత జూలైలో ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన సందర్భంగా సిబీఎన్ తెలుగు డయస్పోరా మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్లో పాల్గొన్నారు. అప్పుడు ఏపీ ఎన్నార్టీ తరఫున సింగపూర్ తెలుగు డయాస్పోరా చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు, మంత్రి లోకేష్ ఈ విషయంలో చాలా చొరవ తీసుకున్నారు.కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో వివిధ మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసి వంద రోజుల్లోనే విమాన సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. దీంతో గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి సింగపూర్‌కు ఇండిగో సర్వీసులు ప్రారంభమయ్యాయి. గతంలో తగినంత మంది ప్రయాణికులు లేరని వైసిపి హయాంలో విమాన సర్వీసులను నిలిపివేశారు. మళ్లీ ఇప్పుడు ఐదేళ్ల తర్వాత సర్వీసులు ఇండిగో సంస్థ ప్రారంభించింది. వయబులిటీ ఫండింగ్ లేకుండా వారంలో మూడు రోజులు విమాన సర్వీసులు నడపనున్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి..? తెలంగాణ కేబినెట్‌లో కీలక మార్పులు.. !




హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సాధించిన భారీ విజయం, తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి మరింత బలం చేకూర్చింది. ఈ గెలుపు జోష్‌లో.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు త్వరలో మంత్రివర్గ విస్తరణలో మార్పులు చేయవచ్చనే చర్చ జోరుగా సాగుతోంది. ఉప ఎన్నికలో గెలిచిన నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి దక్కుతుందా అనే చర్చ తెరపైకి వచ్చింది. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అత్యంత కీలకమైన ఎన్నిక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మక సవాలుగా మారిన ఈ ఎన్నికలో.. నవీన్ యాదవ్ విజయం సాధించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి, ప్రభుత్వానికి భారీ ఊపునిచ్చింది. ఈ ఎన్నికలో ముఖ్యమంత్రి, మొత్తం కాంగ్రెస్ కేబినెట్ ఒకవైపు, బీఆర్ఎస్ అధినాయకత్వం మరోవైపు నిలబడి హోరాహోరీగా పోరాడాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఎన్నికలో గెలిచినందున.. నవీన్ యాదవ్‌కు దానికి తగ్గ రివార్డు (మంత్రి పదవి) దక్కుతుందా అనే చర్చ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో బలంగా నడుస్తోంది. పరిస్థితులు కూడా అందుకు అనుకూలంగా ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు బీసీ (వెనుకబడిన తరగతుల) నినాదాన్ని బలంగా వినిపించింది. రాష్ట్రంలో బీసీలకు సముచిత స్థానం కల్పించే ఉద్దేశంతోనే కుల గణన చేపట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టడానికి ప్రయత్నించినా.. కోర్టుల అడ్డంకులు, కేంద్రం నుంచి మద్దతు లేకపోవడంతో ఆ ప్రయత్నం పూర్తిగా ఫలించలేదు. అందుకే.. బీసీలకు కేబినెట్‌లో మరిన్ని స్థానాలు కల్పించాలనే యోచనలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది.ప్రస్తుత కేబినెట్‌లో ఉన్న బీసీ మంత్రి కొండా సురేఖతో కొన్ని పాలనాపరమైన ఇబ్బందులు ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఒకవేళ ఆమెను మార్చాల్సి వస్తే.. ఆ స్థానం కూడా బీసీలకే దక్కుతుంది. కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి కల్పించాలని కూడా కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. కాబట్టి.. రాబోయే మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు లేదా ముగ్గురు బీసీ నేతలకు అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. ఈ అవకాశాన్ని నవీన్ యాదవ్ అందిపుచ్చుకునే అవకాశం ఉంది.నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి దక్కడానికి కేవలం బీసీ కోటా మాత్రమే కాదు, ఇతర సమీకరణాలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్, హైదరాబాద్‌కు గుండెకాయ లాంటిది. ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించడం పార్టీకి కచ్చితంగా ఒక అడ్వాంటేజ్. గతంలో హైదరాబాద్‌కు మంత్రివర్గంలో సరైన ప్రాతినిధ్యం లేదనే లోటు ఉండేది. ఇటీవల మహమ్మద్ అజారుద్దీన్‌కు పదవి ఇచ్చినా.. నవీన్ యాదవ్‌కు అవకాశం దక్కితే మహానగరానికి మరింత బలమైన ప్రాతినిధ్యం దొరుకుతుంది.హైదరాబాద్‌లో నవీన్ యాదవ్‌కు చెందిన యాదవ సామాజిక వర్గం ప్రభావం చాలా ఎక్కువ. దాదాపు ప్రతీ నియోజకవర్గంలో వీరి ఓటు ఇంపాక్ట్ ఉంటుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తలసాని శ్రీనివాస యాదవ్ ఈ వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుత కేబినెట్లో ఈ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేదు. ఈ లోటును తీర్చడానికి నవీన్ సరైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా గెలిచినా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ బోల్తా పడింది. రాబోయే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికలకు ముందు.. పార్టీకి సామాజిక వర్గ దన్ను, అంగబలం, అర్థబలం ఉన్న బలమైన గ్రేటర్ నేత అవసరం. నవీన్ యాదవ్‌కు మించిన ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. ప్రస్తుతం తెలంగాణ మంత్రివర్గంలో ముఖ్యమంత్రి సహా మొత్తం 12 మంది మంత్రులు ఉన్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. తెలంగాణలో మరో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి.నవీన్ యాదవ్ సీనియర్ కాకపోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండటం వలన, ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం సీఎంకు కంఫర్ట్‌గా ఉంటుంది. ఇన్ని సామాజిక, రాజకీయ, ప్రాంతీయ సమీకరణాలు నవీన్ యాదవ్‌కు అనుకూలంగా ఉండటంతో.. రాబోయే విస్తరణలో ఆయనకు మంత్రి పదవి దక్కే ఛాన్సులు చాలా ఎక్కువగా ఉన్నాయి.

# తెలంగాణలో ఎముకలు కొరికే చలి.. అక్కడ అత్యల్పంగా 7.8 డిగ్రీల ఉష్ణోగ్రత..

హైదరాబాద్: తెలంగాణ ప్రజలు పడిపోతున్న ఉష్ణోగ్రతలతో గజ గజ వణుకుతున్నారు. రాష్ట్రంలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. తాజాగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 7.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ రెండు రోజులు అనగా శని, ఆది వారాలు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 3-5 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దట్టమైన పొగమంచుతో రోడ్ల మీద ప్రయాణించే వారు ఇబ్బంది పడుతున్నారు. ఆ వివరాలు..మొన్నటి వరకు వర్షాలతో ఇబ్బంది పడ్డ తెలంగాణ ప్రజలు ఇప్పుడు చలికి గజ గజ వణుకుతున్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. నగర వాసులు కూడా చలి తీవ్రత పెరగడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే వాతావరణ శాఖ రాష్ట్రంలో మూడు రోజులు పాటు చలి తీవ్రత పెరుగుతుందని.. ఎల్లో ఆలర్ట్ జారీ చేసింది. ఈ క్రమంలో నేడు, రేపు చలి అధికంగా ఉంటుందని.. కనుక జనాలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఆ వివరాలు..పెరిగిన చలి తీవ్రతతో తెలంగాణలోని పలు జిల్లాలు వణికిపోతున్నాయి. ఇక తాజాగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో తెలంగాణలోనే అత్యంత కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. కోహీర్‌లో అత్యల్పంగా 7.8 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. దీన్ని బట్టి రాష్ట్రంలో చలి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈక్రమంలో సంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో చలి తీవ్రత బాగా పెరిగింది. ఇక కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతి ఏటా ఇక్కడ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఈసంవత్సరం కూడా గత కొన్ని రోజులుగా ఇక్కడ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. తాజాగా జిల్లాలోని లింగాపూర్ మండలంలో 8.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అదేవిధంగా తిర్యాణి మండలంలో కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.ఇక రాష్ట్రంలోని పలు జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్ జిల్లాలోని మోమిన్‌పేటలో 8.7, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో 8.8, మెదక్ జిల్లాలో ఉన్న శివ్వంపేటలో 9, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న రుద్రంగిలో 9.1, ఆదిలాబాద్ జిల్లా, బజార్‌హత్నూర్‌లో 9.3, కామారెడ్డి జిల్లా నిజామాబాద్ జిల్లాలోని నస్రూల్లాబాద్, సాలూరులో 9.4, సిద్దిపేట జిల్లాలో ఉన్న అక్బర్‌పేట-భూంపల్లి ప్రాంతంలో 9.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక మిగిలిన జిల్లాల్లో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలే ఉన్నాయి. ఈ రెండు రోజులు అనగా శని, ఆదివారాల్లో కూడా రాష్ట్రంలోని పలు చోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. అలానే చలి తీవ్రత పెరుగుతుందని



వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.తెలంగాణలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు చలి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ రెండు రోజుల క్రితమే హెచ్చరించింది.. యెల్లో అలర్ట్ జారీ చేసింది. అలానే ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈసారి కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 3 నుంచి 5 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలానే ఉదయం, రాత్రి సమయాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడటం వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

# ప్రమాదాలకు చెక్.. హైదరాబాద్-విజయవాడ మార్గంలో 60 అండర్‌పాస్ వంతెనలు

హైదరాబాద్: తెలంగాణ, ఏపీ రెండు తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోవడంతో, హైదరాబాద్-విజయవాడ హైవే ఆరు వరుసల విస్తరణలో భాగంగా ఎన్‌హెచ్ఏఐ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో 4 వరుసల రోడ్డు నిర్మాణంలో జరిగిన తప్పులు ఇప్పుడు 6 వరుసల రోడ్డు నిర్మాణంలో జరగకుండా తగిన చర్యలు తీసుకుంటుంది. ఈక్రమంలో 60 అండర్‌పాస్‌లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనుంది. దీనివల్ల ప్రమాదాలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్య కూడా తీరనుంది. గత కొన్ని రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలే కనిపిస్తున్నాయి. పైగా ఇవన్ని భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. మరీ ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి మీద నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉంటున్నాయి. వీటికి అడ్డుకట్ట వేయడం కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) రంగంలోకి దిగింది. 4 వరుసల జాతీయ రహదారి నిర్మాణంలో చోటు చేసుకున్న లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన సంస్థ.. ఆరు వరుసల రహదారలు నిర్మాణంలో అలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా హైవే దాటే బైక్, స్కూటర్లు నడిపేవారు, రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్లే వారు ప్రమాదాల బారిన పడకుండా.. ప్రతి జంక్షన్‌లో అండర్‌పాస్ వంతెనను నిర్మింస్తోంది. ఈక్రమంలో హైదరాబాద్-విజయవాడ హైవే మీద 60 అండర్ పాస్ వంతెనలు నిర్మించతలపెట్టింది. ఆ వివరాలు.. హైదరాబాద్, విజయవాడ మధ్య ఆరు వరుసల




హైవే విస్తరణకు సంబంధించిన ఇప్పటికే ఐకాన్స్ అనే సంస్థ డీపీఆర్‌ను సిద్ధం చేసింది. ప్రతి జంక్షన్‌లో ఒక అండర్ పాస్ నిర్మించేలా డీపీఆర్ రెడీ చేసి.. ఎన్‌హెచ్ఏఐకి అందజేసింది. దీని ప్రకారం.. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలో ఉన్న దండుమల్కాపురం నుంచి విజయవాడలోని కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ వరకు 231.32 కిలోమీటర్ల మేర 6 వరుసల జాతీయ రహదారిని నిర్మించనున్నారు. దీనిలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 60 ప్రాంతాల్లో అండర్‌పాస్ వంతెనలు రానున్నాయి. అంటే ప్రతి 2-3కిలోమీటర్లకు ఒకటి నిర్మించబోతున్నారు.అలానే మరో 17 ప్రాంతాల్లో వీయూపీ(వెహిక్యులర్ అండర్ పాసెస్), 35 చోట్ల ఎల్‌వీయూపీ(లైట్ వెహిక్యులర్ అండర్ పాసెస్ ), మరో ఎనిమిది ప్రాంతాల్లో స్మాల్ వెహిక్యులర్ అండర్ పాసెస్ (ఎస్‌వీయూపీ) నిర్మించబోతున్నారు. అలానే 10 చోట్ల ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయబోతున్నారు. వీటిలో ఇప్పటికే కొన్ని బ్లాక్‌స్పాట్ ప్రాంతాల్లో బ్రిడ్జిల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవే మీద తరచుగా యాక్సిడెంట్లు జరుగుతూనే ఉంటాయి. నాలుగు వరుసలగా నిర్మించిన ఈ రహదారి నిర్మాణంలో లోపాల వల్లే తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఈ హైవే నిర్మాణ సమయంలో రాజకీయ పార్టీలు, నేతల జోక్యం పెరిగింది. ఈ రహదారి నిర్మాణ సమయంలో వీరంతా తమకు కావాల్సిన చోటల్లా రహదారిని తమకు నచ్చినట్లు మలుపులు తిప్పేశారు. ఈ రహదారి నిర్మాణంలో భాగంగా.. సిటీల్లో అండర్‌పాస్‌లను నిర్మించాల్సి ఉంది.అయితే దీని వల్ల గ్రామాలు రెండుగా చీలిపోతాయంటూ అప్పట్లో రాజకీయ నేతలు ఆందోళనకు దిగారు. దీంతో ఈ ప్రతిపాదనను పక్కకు పెట్టి.. చిట్యాల, చౌటుప్పల్, నందిగామ, కంచికచర్ల వంటి గ్రామాల్లో అండర్‌పాస్‌లు లేకుండానే నేషనల్ హైవే నిర్మించారు. దీని వల్లనే అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అంటున్నారు. ఈక్రమంలో ఎన్‌హెచ్ఏఐ 4 వరుసల రహదారి నిర్మాణంలో చేసిన తప్పిదాలను 6 వరుసల రహదారి నిర్మాణంలో చోటు చేసుకోకుండా ఇప్పుడు చర్యలు చేపడుతోంది. వీటి వల్ల ప్రమాదాలను నివారించడమే కాక.. ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చు.. త్వరగా గమ్యాన్ని చేరుకోవచ్చు.

# Bihar Election Results 2025: Can the 2010 Rabri Devi Defeater Upset Tejashwi Yadav Today?



Rashtriya Janata Dal leader and MGB CM candidate Tejashwi Yadav, the opposition's chief ministerial face, is locked in an unexpectedly close contest in his home turf of Raghopur.As of 1 pm, he was ahead of the Bharatiya Janata Party's Satish Kumar Yadav by only 585 votes, turning the seat into one of the most dramatic arenas of the Bihar election.A possible defeat for Yadav would be a major political development. The identity of his challenger adds a sharper edge to the battle because Satish Kumar is remembered in Raghopur for his stunning upset in 2010 when he defeated Lalu Prasad Yadav's wife, Rabri Devi. That victory earned him the reputation of a giant killer, and his presence in the fray this year has revived that narrative.Satish Kumar, 59, began his political road with the RJD. He holds influence in the Yadav community, which accounts for nearly 15 percent of Bihar's population. In 2005 he shifted to the Janata Dal United and contested from Raghopur for the first time, but Rabri Devi prevailed by more than twenty five thousand votes.Ramaphosa Dares to Bet Trump -'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of All The rematch in 2010 went in his favor when he finished ahead by over thirteen thousand votes.He returned to defend his position in 2015, this time under the BJP banner. The switch did not translate into victory. He ended up in second place in both the 2015 and 2020 elections, losing to Tejashwi Yadav and securing under forty percent of the votes each time.The 2025 vote count, however, has given him a fresh opening, making this the strongest comeback attempt of his career.The broader scenario for the Mahagathbandhan is equally troubling. The BJP and JDU led alliance is heading toward a dominant victory, with early trends already surpassing earlier expectations of a tally near 160 seats.A loss for Tejashwi Yadav, a former two time Deputy Chief Minister and the tallest opposition figure in the state, would mark a severe setback for the RJD. The defeat of the alliance would also weaken the broader INDIA bloc under the Congress, especially with the high stakes Bengal election coming up next year.The contest has also highlighted tensions within the Yadav family. Tejashwi's older brother Tej Pratap Yadav split from the family party to launch the Janshakti Janta Dal, creating new friction during the campaign.Tej Pratap chose not to take on his brother directly and instead fielded a proxy candidate, Prem Kumar, from Raghopur. He was defeated convincingly. Tej Pratap contested from Mahua but is also facing the likelihood of losing. The seat is on track to be won by the rejuvenated Lok Janshakti Party of BJP ally Chirag Paswan.As counting continues, Raghopur remains one of the most suspense filled contests in the state, carrying both political and personal weight for the Yadav family.

# Bihar Elections 2025: Here Are The Winners With Highest Margins - Full List



The National Democratic Alliance (NDA) has registered a decisive victory in the high-stakes Bihar Assembly elections, paving the way for Nitish Kumar to secure a projected fifth term as Chief Minister.
The polls, widely viewed as a crucial test of Prime Minister Narendra Modi's national popularity and a referendum on Chief Minister Kumar's anti-incumbency factors, saw the NDA alliance triumphantly sweep the contest. Analysts suggest the Mukhyamantri Rojgar Yojana scheme was a significant factor driving the alliance's success.The victorious NDA comprised the Bharatiya Janata Party (BJP), Janata Dal (United), Lok Janshakti Party (Ram Vilas), Hindustani Awam Morcha (Secular), and Rashtriya Lok Morha. They overcame a challenge from the Mahagathbandhan, led by the Rashtriya Janata Dal (RJD) and including the Congress party, CPI (Marxist-Leninist), CPI, CPI (Marxist), and Vikasheel Insaan Party (VIP).Despite the overall defeat, the Mahagathbandhan found a moment of relief in Raghopur. RJD's Chief Ministerial candidate, Tejashwi Prasad Yadav, secured a crucial victory with 1,18,597 votes, defeating BJP's Satish Kumar (1,04,065 votes). The incumbent MLA and Leader of the Opposition maintained his dominance in the family stronghold, defeating Satish Kumar Yadav for the third consecutive time.The elections introduced a new face as popular singer and BJP candidate Maithili Thakur (25) emerged as the state's youngest MLA. Making her political debut, Thakur secured a victory in the Alinagar Assembly constituency with 84,915 votes, defeating RJD veteran Binod Mishra (63) by a margin of 11,730 votes.Chirag Paswan's Lok Janshakti Party (Ram Vilas) delivered an exceptional performance, proving critics wrong with an impressive strike rate. Paswan noted on Saturday that the results were a "befitting reply to those who underestimated him." The LJP(RV) has already won eight seats and is leading on 11 others out of the 29 seats it contested. Paswan confidently predicted that Nitish Kumar would return as Chief Minister.Bihar Deputy Chief Minister and BJP candidate Samrat Chaudhary won the Tarapur constituency by a margin of 45,843 votes.Deputy Chief Minister Vijay Sinha (BJP) recovered from an initial trail to win the Lakhisarai seat with a margin of 24,940 votes against Congress candidate Amaresh Kumar.Prashant Kishor's Jan Suraaj Party suffered a major disappointment, failing to secure a single seat after fielding candidates across almost all 243 constituencies, despite Kishor deciding against contesting personally. Janshakti Janta Dal (JJD) leader Tej Pratap Yadav faced a major setback, finishing a distant third in the Mahua Assembly constituency, which was convincingly won by Sanjay Kumar Singh of the LJP (Ram Vilas) with 87,641 votes.Jailed Janata Dal (Unit ed) leader Anant Singh secured a victory from the Mokama assembly constituency, winning by a margin of 28,206 votes against RJD's Veena Devi.

# 12 Things to Know About Nowgam Blast, Faridabad Terror Module, & Links to Delhi Explosion



A deadly explosion outside a police station in Srinagar's Nowgam area, which left nine dead, has been revealed as the violent tip of a far-reaching terror conspiracy. What began as an investigation into objectionable posters in Kashmir quickly spiraled into a pan-India security operation, uncovering a massive Jaish-e-Mohammed module based in Faridabad.The plot culminated in the seizure of a staggering 3,000 kilograms of explosives and exposed a direct link to a subsequent blast at Delhi's Red Fort, painting a picture of a narrowly averted national tragedy.Here is a breakdown of the events, the investigation, and the connections that led to a major security operation.Nowgam Blast: The incident chain began with a deadly explosion on a Friday night near the premises of the Nowgam police station in Srinagar, Jammu & Kashmir. The blast resulted in at least nine fatalities and several injuries.The Case's Origin: The investigation started not with the blast, but with an earlier event. On October 19, an FIR was registered in Nowgam, Srinagar, concerning "objectable posters," which first alerted security forces.Uncovering a Terror Module: Probing the poster case led security agencies to bust an inter-state module of the terror group Jaish-e-Mohammed (JeM) that was planning a larger plot.Initial Arrests in Kashmir: The first arrests were made in Kashmir between October 20 and 27, with two individuals apprehended from Shopian and Ganderbal.The Faridabad Link Emerges: The investigation quickly moved beyond Kashmir. On November 5, a medical practitioner, Dr. Adil, was arrested from Saharanpur, Uttar Pradesh.Weapons Cache in a Hospital: In a shocking discovery, an AK-56 rifle and other ammunition were seized from a hospital in Anantnag, Jammu & Kashmir, on November 7.The Faridabad Module Exposed: The investigation zeroed in on Faridabad, Haryana. A key arrest was Dr. Muzammil, a doctor from Al Falah Medical College in Faridabad. Another doctor from the same college, Umar, was identified as a central member of the module.Massive Explosives Haul: The most critical find came on November 10. A massive consignment of 2,563 kilograms of explosives was recovered from the house of Hafeez Mohammad Ishtiaq, an Imam at Al Falah Mosque in Faridabad's Dhera Colony. Subsequent raids yielded another 358 kg of explosives, detonators, and timers. Total Explosives Seized: In total, security forces seized approximately 3,000 kilograms of bomb-making materials from this module, preventing a potentially catastrophic attack.
The Delhi Blast Connection: On Tuesday (November 14), a blast occurred at the Red Fort in Delhi. According to CCTV footage, the car used in this explosion was being driven by Umar, the medical practitioner from the Faridabad module.Motive for the Delhi Blast: Investigators believe Umar, panicking under the pressure of the successful crackdown on his module, may have acted out of desperation. It is still under investigation whether the Delhi blast was a pre-planned attack or an accidental explosion caused by his anxiety. The case has now been handed over to the National Investigation Agency (NIA).


రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Nowgam Blast Is Accidental: J&K DGP Rules Out Terror Angle



J&K DGP Nalin Prabhat on Saturday dismissed terror involvement in the explosion at the Nowgam police station resulted in nine fatalities, including three State Investigation Agency personnel, two crime photographers, two revenue officials, and a tailor.The top cop confirmed that the blast was "accidental" and the incident occurred while handling explosive materials seized from Faridabad.He said, "During the investigation in FIR 162 of 2025 of PS Nowgam, a huge quantity of explosive substances, chemicals and regents were also recovered from Faridabad on 9th and 10th of November, 2025. This recovery, like the rest of the recoveries which we have done, was transported and kept securely in the open area of the Police Station Nowgam."The forensic team was processing these substances when the explosion happened at around 11:20 PM on 14 November 2025. "He added, "Due to the unstable and sensitive nature of the recovery, the sampling process and handling was being done with utmost caution by the FSL team. However, unfortunately, during this course, last night, around 11.20 PM, an accidental explosion took place."The explosive materials were part of a significant recovery operation involving 2,900 kg of chemicals linked to a 'white-collar' terror module. This cache was discovered at the rented residence of Dr. Muzammil Ganaie, who had been arrested earlier. Some of these materials were stored at the forensic lab, but most remained at the Nowgam police station.Local residents experienced fear and chaos due to the blast's impact. Shafad Ahmed recounted hearing a loud explosion late at night, which left him shaken. He expressed concern about his relatives living near the police station but was unable to reach them due to security restrictions.The explosion injured 27 police officers, two revenue officials, and three civilians. They were promptly taken to the hospital for treatment. The blast severely damaged the police station building and affected nearby structures as well. Authorities are currently assessing the full extent of the damage caused by this incident.Following the main explosion, smaller successive blasts occurred, complicating rescue operations by bomb disposal teams. Emergency sirens blared as efforts continued to manage the situation and ensure safety in the area.A local resident mentioned that their house was only three buildings away from the blast site and noted that all nearby homes suffered damage. The community remains concerned about potential civilian casualties as information is still being gathered.Six unidentified bodies were retrieved from the site and moved to Srinagar's Police Control Room for further identification processes. Meanwhile, DGP Nalin Prabhat plans to address media representatives at 10:00 AM at this location to provide updates on ongoing investigations.The Jammu and Kashmir Police have expressed solidarity with victims' families during this difficult time. Investigations into what led to this unfortunate event continue as authorities seek answers regarding how such an accident could occur under controlled conditions.

# What Contributed To Congress Win In Jubilee Hills!



The Congress party has comprehensively won the Jubilee Hills assembly constituency from the grasp of BRS. The counting that was held today has concluded Congress party as the decisive winner as their candidate Naveen Yadav won by margin of nearly 25,000 votes.Including some of the manufacturers that contributed to the Congress win in this Jubilee Hills constituency, let us have a breakdown of the phenomena.Overplaying the anti-Revanth card: The campaign leaned heavily on blind criticism of Chief Minister A. Revanth Reddy, which failed to resonate with voters.Misreading public sentiment on HYDRAA: BRS projected HYDRAA as the villain even as Hyderabadis hailed it as the hero for clearing lake encroachments and reclaiming public properties.Lakhs of women are travelling free on RTC buses daily, households are receiving and enjoying free sanna biyyam that costs up to ?60/kg in retail, nearly 50 lakh homes are getting zero power bills' under the 200-unit free electricity scheme, families are securing LPG cylinders at ?500.All these appear to have accumulated to contribute to the big victory for the Congress party candidate in the Jubilee Hills election.But at the end of it, Congress always has the natural advantage, considering the fact that it is the ruling party in Telangana.Tags: naveenyadav jubileehills mla telanganapolitics bypolls congress congresswin telanganaelections bypollresults hyderabadelections

# Why US Imposing 100K on H1B? White House Explains!




The United States government has started to impose extreme sanctions against immigration population, including the student community and also working community. This became increasingly evident after Donald Trump announced that the H1B Visa fee has been locked at 100K dollars henceforth.In this context, the White House has officially communicated the news about the massive H1BV visa fee that has been imposed and here is what they have to say about the same.The White House has strongly defended the Trump administration decision to introduce a one lakh dollar fee for new H1B visa applications. Officials say this major increase is meant to prevent misuse of the visa program and to protect jobs for American workers.According to the administration, many companies have been using the H1B route to bring in cheaper foreign employees, which affects wages and opportunities for local workers.To strengthen the process, the government has also started Project Firewall under the Department of Labor. This initiative will closely examine companies that violate visa rules and take action against those that misuse the program.The administration says the new system is designed to support only the most skilled foreign professionals who work in advanced and specialty roles.The fee applies only to new applications from September twenty one, twenty twenty five, and it will not affect people who already hold H1B status or those applying for extensions. Supporters believe the move will restore fairness, while critics warn it could hurt the technology sector and cause legal disputes.

# H1B Visa Crash: Are Indian Students The Reason?




Over the years, the Indian community has been largely contributing to the United States working and student talents. Considering the fact that there has been over exploitation of this United States resources, certain consequences are being felt now.Applications from Indian students to universities in the United States have seen a sharp fall in the twenty twenty five admission cycle. According to recent data from the Common App, the number of Indian applicants has dropped by around fourteen percent, marking the biggest decline among major countries.This is surprising because Indian student enrollment in the United States had recently touched impressive levels, crossing three lakh thirty one thousand students. The report explains that the major reason for this sudden drop is the tougher visa environment created in the last year. Many students faced unexpected cancellations of their SEVIS records, sometimes due to small or already resolved matters. This caused anxiety among students and parents, who now feel uncertain about the process. Visa refusal rates also increased, with F one rejections rising to more than forty percent by March.In May 2025, the United States stopped F one visa interviews for a short period, claiming security related concerns.When interviews returned in June, applicants were asked to provide their social media information, which slowed the entire verification and processing system. Because of these repeated issues, many Indian families are now looking at countries other than the United States for higher studies.







## అతని సలహాతోనే రెండు వికెట్లు తీసా: సిరాజ్



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా సలహాతోనే రెండు వికెట్లు తీసానని మహమ్మద్ సిరాజ్ తెలిపాడు. స్టంప్ లైన్‌లో బౌలింగ్ చేయాలని బుమ్రానే సూచించాడని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో మహమ్మద్ సిరాజ్(2/47) రెండు వికెట్లు పడగొట్టాడు. తొలి రోజు ఆట అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సిరాజ్.. వికెట్ కండిషన్స్ గురించి చెప్పుకొచ్చాడు. పిచ్‌లో ఒక ఎండ్‌లో బ్యాటింగ్ చేయడం కష్టంగా ఉందని తెలిపాడు.'కొత్త బంతి బ్యాట్‌పైకి మంచిగా వచ్చింది. కానీ బంతి పాతబడినప్పుడు బౌన్స్ తగ్గింది. దాంతో నేను ఫుల్ లెంగ్త్‌లో స్టంప్ లైన్‌లో బౌలింగ్ చేయాలనుకున్నాను. కొంత రివర్స్ స్వింగ్ కూడా లభించింది. ఎప్పుడైనా వికెట్ టు వికెట్ బౌలింగ్ చేస్తే.. వికెట్లు లభించే అవకాశాలు ఉంటాయి. బ్యాటర్లకు కూడా పరుగులు చేయడం ఇబ్బంది అవుతుంది. ఈ పిచ్‌లో ఒక ఎండ్‌లో బ్యాటింగ్ చేయడానికి బాగానే ఉంది. కానీ మరొక ఎండ్‌లో అనూహ్య బౌన్స్ ఉంది. పరుగులు చేయడం కష్టంగా మారింది. జస్సీ భాయ్ నాకు చెప్పింది ఏంటంటే.. స్టంప్స్ లైన్‌లో బౌలింగ్ చేస్తే వికెట్ దొరుకుతుంది.బ్యాటర్లు ఎల్బీడబ్ల్యూ, బౌల్డ్ అయ్యే అవకాశం ఉండటంతో పాటు కచ్చితమైన లైన్‌లో వేస్తే క్యాచ్‌లు కూడా వస్తాయని బుమ్రా చెప్పాడు. ఈ మ్యాచ్‌లో మేం పట్టు బిగిస్తున్నాం.కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయాం. మార్క్‌రమ్, రికెల్టన్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ మేం పుంజుకొని ఆ భాగస్వామ్యాన్ని విడదీసాం. ప్రస్తుతం మేం ఈ మ్యాచ్‌లో ముందంజలో ఉన్నామని నేను అనుకుంటున్నా.'అని మహమ్మద్ సిరాజ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో టీమిండియా పట్టుబిగించే దిశగా సాగుతోంది. కోల్‌కతా వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్ట్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) విఫలమైనా.. కేఎల్ రాహుల్59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులో ఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు. భారత్ ఇంకా 122 పరుగుల వెనుకంజలో ఉంది.అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్(48 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 31), వియాన్ మల్డర్(51 బంతుల్లో 3 ఫోర్లతో 24), ర్యాన్ రికెల్టన్(22 బంతుల్లో 4 ఫోర్లతో 23), టోనీ డీ జోర్జి(55 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(5/27) ఐదు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించాడు. మహమ్మద్ సిరాజ్(2/47), కుల్దీప్ యాదవ్ (2/36) రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టాడు.

## ఎప్పుడు? ఎలా చూడాలంటే..?



ఐపీఎల్ 2026 మినీ వేలం నిర్వహణపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కసరత్తులు ముమ్మరం చేసింది. డిసెంబర్ 14న అబుదాబి వేదికగా ఐపీఎల్ మినీ వేలం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాను ప్రకటించేందుకు శనివారం(నవంబర్ 15) డెడ్‌లైన్ విధించింది.మినీ వేలం కాబట్టి ఆటగాళ్ల రిటెన్షన్ విషయంలో ఎలాంటి నిబంధనలు ఉండవు. ఫ్రాంచైజీలు తమకు నచ్చిన ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చు. నచ్చని ఆటగాళ్లను వదిలేయవచ్చు. ఈ విషయంలో ఎలాంటి పరిమితం లేదు. ఈ రిటెన్షన్ ప్రక్రియను ప్రకటించేలోపే ఆయా జట్లు తమ క్యాష్ ట్రేడింగ్ డీల్స్‌ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. మినీ వేలం ముగిసే వరకు ట్రేడింగ్ విండో ముగిసిపోతుంది. ఆ తర్వాత మళ్లీ ప్లేయర్ ట్రేడింగ్‌కు అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ఆయా ఫ్రాంచైజీలు తమ ట్రేడింగ్ డీల్స్‌ను ప్రకటిస్తున్నాయి. ఐపీఎల్ రిటెన్షన్ జాబితాలను శనివారం సాయంత్ర 5 గంటలకు అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్ వేదికగా ప్రకటించనున్నారు. 10 జట్ల రిటెన్షన్ లిస్ట్‌తో పాటు, రిలీజ్ ఆటగాళ్ల వివరాలను వెల్లడించనున్నారు. ఈ రెండు వేదికల్లో చూడాలంటి డబ్బులు చెల్లించి సబ్‌స్క్రిప్షన్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రత్యేక రిచార్జ్ ప్లాన్స్ ద్వారా జియో హాట్ సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా పొందవచ్చు.ఐపీఎల్ 2025 విన్నర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) రన్నరప్ పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మినహాముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే), రాజస్థాన్ రాయల్స్, కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్‌లో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది.

# మూవీ రివ్యూ : 'సంతాన ప్రాప్తిరస్తు'

నటీనటులు: విక్రాంత్- చాందిని చౌదరి- మురళీధర్ గౌడ్- వెన్నెల కిషోర్- అభినవ్ గోమఠం- తరుణ్ భాస్కర్- జీవన్ తదితరులు
సంగీతం: సునీల్ కశ్యప్
ఛాయాగ్రహణం: మహి రెడ్డి పండుగుల
మాటలు: కళ్యాణ్ రాఘవ్
కథ- స్క్రీన్ ప్లే: సంజీవ్ రెడ్డి- షేక్ దావూద్
నిర్మాతలు: మధుర శ్రీధర్ రెడ్డి- నిర్వి హరిప్రసాద్ రెడ్డి
దర్శకత్వం: సంజీవ్ రెడ్డి




**'స్పార్క్' సినిమాతో హీరోగా పరిచయం అయిన విక్రాంత్.. తెలుగు హీరోయిన్లలో ప్రతిభావంతురాలిగా పేరు తెచ్చుకున్న చాందిని చౌదరి జంటగా నటించిన సినిమా.. సంతాన ప్రాప్తిరస్తు. ఈ తరం యువతకు కనెక్ట్ అయ్యే సమకాలీన కథతో తెరకెక్కిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** చైతన్య (విక్రాంత్) ఒక సాఫ్ట్ వేర్ ఇంజినీర్. అందరు కుర్రాళ్లలాగే ఉద్యోగం చేసుకుంటూ పార్టీలూ పబ్బులంటూ తిరుగుతూ సరదాగా జీవితాన్ని గడిపేస్తుంటాడు. అమ్మాయిలతో మాట్లాడ్డానికి భయపడే అతను.. తనకు తగ్గ అమ్మాయిని పెళ్లి చేసుకుని జీవితంలో సెటిలవ్వాలని చూస్తుంటాడు. అప్పుడే అనుకోకుండా అతడికి కళ్యాణి (చాందిని చౌదరి) పరిచయం అవుతుంది. తొలి చూపులోనే ఆమెను ప్రేమించిన చైతన్య.. కొంచెం కష్టపడి ఆమె కూడా తనను ప్రేమించేలా చేసుకుంటాడు. కానీ కళ్యాణి తండ్రి శంకర్ రావు (మురళీధర్ గౌడ్)కు వీరి పెళ్ళి చేయడం అస్సలు ఇష్టం ఉండదు. అయినా ఆయన్ని కాదని చైతన్య-కళ్యాణి పెళ్ళి చేసుకుంటారు. త్వరగా ఓ బిడ్డను కంటే అంతా సర్దుకుంటుందని వీళ్లిద్దరూ భావిస్తారు. కానీ పిల్లల్ని కనడంలో వీరికి ఒక సమస్య ఎదురవుతుంది. అదేంటి.. దాని వల్ల వీరి కాపురంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తాయి.. చివరికి వీరి బంధం నిలబడిందా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** బాలీవుడ్లో ఒకప్పుడు వీర్యదానం మీద 'విక్కీ డోనర్' అనే సినిమా తీయడం ఒక పెద్ద సంచలనం. అందులో చూపించిన అంశాల మీద ఒక చిన్న సీన్ పెట్టడానికి కూడా అప్పటిదాకా సంకోచించేవాళ్లు. అలాంటిది ఏకంగా వీర్య దానం మీద ఫుల్ లెంత్ సినిమానే తీసేయడమే ఆశ్చర్యమంటే.. ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఘనవిజయం సాధించడం ఇంకా పెద్ద షాక్. ఇలాంటి కాన్సెప్టులను ప్రేక్షకులు జీర్ణించుకోలేరు అనే భ్రమలు ఆ దెబ్బతో విడిపోయాయి. ప్రాంతీయ భాషల్లోనూ ఇలాంటి బోల్డ్ కాన్సెప్ట్స్ తో సినిమాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే కొన్నేళ్ల ముందు తెలుగులో 'ఏక్ మిని కథ' అనే సినిమా వచ్చింది. ఆదరణ దక్కించుకుంది. తర్వాత ఇలాంటి మరెన్నో సినిమాలు చూశాం. ఇప్పుడు స్పెర్మ్ కౌంట్ తక్కువ ఉండడం వల్ల ఒక జంట పడే ఇబ్బందుల నేపథ్యంలో 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సంజీవ్ రెడ్డి అండ్ టీమ్. ఐతే కాన్సెప్ట్ కొత్తగా ఉన్నా.. అక్కడక్కడా కొంచెం కామెడీ.. కొద్దిగా ఎమోషన్ పండినా.. చాలా వరకు బోరింగ్ గా సాగిపోయే కథనం 'సంతాన ప్రాప్తిరస్తు'ను సాధారణ సినిమాగా నిలబెట్టింది.

"ఆశకు హద్దుండాలి.. దానికి సిగ్గుండాలి".. "కలాం గారు కలలు కనమన్నారు.. కథలు మింగమనలేదు''.. 'సంతాన ప్రాప్తిరస్తు'లో సందర్భానుసారంగా ఇలాంటి డైలాగులు చాలానే వినిపిస్తాయి. ఇక 'మింగేశారు'.. 'సావమింగొద్దు'.. 'గుడిసియో'.. 'గుడిపించిన'.. 'మొగ్గలో'.. లాంటి పదాలకైతే లెక్కే లేదు. ఒక బోల్డ్ కాన్సెప్ట్ తీసుకున్నపుడు ఇలాంటి బూతులుంటేనే సినిమాకు సరైన టోన్ సెట్ అవుతుందనే భ్రమలో సన్నివేశాలు- డైలాగులు రాశారేమో అనిపిస్తుంది. కానీ వాటి వల్ల రవ్వంత కూడా ప్రయోజనం లేకపోగా.. అవి సినిమా స్థాయిని తగ్గిస్తాయని అర్థం చేసుకుంటే మంచిది. ఇలాంటి డైలాగుల మీద పెట్టిన శ్రద్ధ.. కాన్సెప్ట్ ను బలపరిచే సన్నివేశాలు రాయడంలో తీయడంలో పెట్టి ఉంటే బాగుండేది. కాన్సెప్ట్ విషయంలో ఆలోచించినంత కొత్తగా కథనం విషయంలో ఆలోచించలేదు రచయితలు-దర్శకుడు. హీరోయిన్ని చూడగానే ప్రేమలో పడిపోయే హీరో.. అతడి హెల్పింగ్ నేచర్ కు పడిపోయే హీరోయిన్.. ఈ క్రమంలో వారి మధ్య ప్రేమకథ నుంచి ఏం కొత్తదనం ఆశిస్తాం? కాకపోతే ఈ ఇద్దరి మధ్య తండ్రి పాత్రను తీసుకొచ్చి కాన్ఫ్లిక్ట్ అయితే బాగానే ప్లే చేశాడు దర్శకుడు. మురళీధర్ గౌడ్ చేసిన ఆ తండ్రి క్యారెక్టరే 'సంతాన ప్రాప్తిరస్తు'కు అతి పెద్ద బలం. అదే ఈ కథను కొంచెం ఆసక్తికరంగా నడిపించింది. అసలే హీరో హీరోయిన్ల మధ్య పెద్ద అడ్డంకిలా తండ్రి పాత్ర నిలబడి ఉంటే.. పిల్లల్ని కనడంలో హీరోకు సమస్య తలెత్తడంతో కథ రసవత్తరంగా మారడానికి ఛాన్సుంది. కానీ దీని చుట్టూ డ్రామాను రక్తికట్టించడంలో దర్శకుడు విఫలమయ్యాడు. బోరింగ్ సీన్లతో ద్వితీయార్థాన్ని భారంగా మార్చాడు. వెన్నెల కిషోర్ వచ్చి కొంత నవ్వించే ప్రయత్నించినా డోస్ సరిపోలేదు. ఇక హీరో ఆఫీస్ చుట్టూ తిరిగే సీన్ల గురించైతే చెప్పాల్సిన పనే లేదు. ఎంతకీ తెగనట్లుగా సాగే ద్వితీయార్థం 'సంతాన ప్రాప్తిరస్తు'కు మైనస్ అయింది. ఒక బోల్డ్ కాన్సెప్ట్ మీద సినిమా తీసినపుడు.. కథలో మలుపులు.. ముగింపు ఏమైనా కొత్తగా ఉంటాయేమో అని ఆశిస్తాం. కానీ రొటీన్ ఫ్యామిలీ డ్రామాల్లో మాదిరే ఇందులో హీరో హీరోయిన్ల విభేదాలు రావడం.. తనను హీరోయిన్ అసహ్యించుకునేలా హీరో ప్రవర్తించడం.. ఇద్దరూ విడిపోవడం.. చివరికి అపార్థాలన్నీ తొలగిపోయి కలిసిపోవడం.. ఇలా రొటీన్ ఫార్మాట్లోనే సినిమా నడుస్తుంది. పతాక సన్నివేశాలను కొంచెం ఎమోషనల్ గా తీర్చిదిద్దడం వల్ల అవి ఓకే అనిపించినా.. ఓవరాల్ ఫీలింగ్ మాత్రం మారదు. కాన్సెప్ట్ లో ఉన్నంత కొత్తదనం.. కథనంలో లేకపోవడం వల్ల 'సంతాన ప్రాప్తిరస్తు' సగటు చిత్రంలా అనిపిస్తుందంతే.

**నటీనటులు:** విక్రాంత్ 'స్పార్క్' మూవీతో పోలిస్తే మెరుగైనట్లు అనిపించాడు. చైతన్య పాత్రను పండించడానికి కష్టపడ్డాడు. కానీ ఇంకా కూడా హావభావాల విషయంలో ఇంకా కొంచెం మెరుగు పడాలనిపిస్తుంది. చాందిని చౌదరి సినిమాకు అతి పెద్ద బలం. కళ్యాణి పాత్రలో సిన్సియర్ గా నటించింది. తన పాత్రలో ఒదిగిపోవడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నించింది. పతాక సన్నివేశాల్లో తన నటన చాలా బాగా సాగింది. తండ్రి పాత్రలో మురళీధర్ గౌడ్ కూడా అలవోకగా నటించాడు. అభినవ్ గోమఠం తనకు అలవాటైన ఫ్రెండు పాత్రలో అక్కడక్కడా పంచులు పేల్చాడు. వెన్నెల కిషోర్ కూడా కొంతమేర నవ్వులు పంచాడు. తన డైలాగులు బాగున్నాయి. తరుణ్ భాస్కర్ కనిపించిన కాసేపు ఆకట్టుకున్నాడు. మిగతా ఆర్టిస్టులు మామూలే.

**సాంకేతిక వర్గం:** టెక్నికల్ గా 'సంతాన ప్రాప్తిరస్తు' సోసోగా అనిపిస్తుంది. సునీల్ కశ్యప్ పాటలు ఏదో అలా అలా సాగిపోయాయి. అజయ్ నేపథ్య సంగీతం పర్వాలేదు. మహిరెడ్డి పండుగుల ఛాయాగ్రహణం ఓకే. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. సంజీవ్ రెడ్డి-షేక్ దావూద్ కలిసి రాసిన కథలో విషయం ఉంది. కానీ దానికి ఆసక్తికర కథనాన్ని జోడించలేకపోయారు. కళ్యాణ్ రాఘవ్ డైలాగుల్లో కొన్ని పేలాయి. కొన్నిచోట్ల మాటలు హద్దులు దాటాయి. దర్శకుడు సంజీవ్ క్లైమాక్స్ సహా కొన్ని సన్నివేశాల వరకు బాగానే డీల్ చేసినా.. చాలా వరకు తన నరేషన్ సాధారణంగా సాగిపోయింది.

# అన్నీ తెలుసనుకుంటే పప్పులో కాలేసినట్లే!



అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు.తప్పును స్వీకరించడంలో తప్పముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను.తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్దమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను.కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు. 'నటిగా రకరకాల పరిశ్రమల్లో పని చేసాను. ఎంతో మంది భిన్నమైన వ్యక్తులను కలిసాను. అక్కడ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకున్నాను. వాళ్ల దగ్గరకు వెళ్లి? అక్కడ నేనే కెరెక్ట్ అని మొండిగా మాట్లాడటం అన్నది మూర?త్వం అవుతుంది. కొందరు మనుషులు ఇదే తీరులో కనిపిస్తారు. చేసిన పని తప్పు అయినా? దాన్ని అంగీకరించడానికి మనసు మాదన్నారు.అలాంటి వారి విషయంలో చెప్పే ప్రయత్నం చేస్తాను. మారకపోతే వారి ఖర్మ అని వదిలేస్తాను' అని తెలిపింది.ఇక సోనాక్షి సినిమాల విషయానికి వస్తే ఇటీవలే అమ్మడు టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సుధీర్ బాబు హీరోగా నటించిన 'జఠాధర' సినిమాలో ఓ కీలక పాత్ర పోషించింది. అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. మరి ఆ గుర్తింపుతో తెలుగులో కొత్త అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం నటిగా బిజీగా ఉంది. అయితే సోనాక్షి నటిగా ప్రయాణం ప్రారంభించి చాలా కాలమవుతున్నా? ఇంకా స్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. ఓ పెద్ద సినీ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినా సోనాక్షి రేసులో వెనుకబడిన మాట మాత్రం వాస్తవం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM